# భారత్ మరియు బంగ్లాదేశ్ ల మధ్య ఎంక్లేవ్ ల మార్పిడి

నవంబర్ 20, 2015

జూన్ 6-7, 2015 లలో బంగ్లాదేశ్ లో జరిగిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది పర్యటన లో అంగీకరించిన చర్యలకు అనుగుణముగా, 1974 లాండ్ బౌండరీ అగ్రిమెంట్ (LBA) మరియు 2011 ప్రోటోకాల్ ను అనుసరించి, భారత్ లో వున్న 51 బంగ్లాదేశీ ఎంక్లేవ్ లు మరియు బంగ్లాదేశ్ లో వున్న 111 భారత్ ఎంక్లేవ్ లు, 31 జులై 2015 అర్ధ రాత్రి భౌతికంగా బంగ్లాదేశ్ ఎంక్లేవ్ లు బంగ్లాదేశ్ కు మరియు భారత ఎంక్లేవ్ లు భారత్ కు బదిలీ చేయబడ్డాయి. ఎంక్లేవ్ లలో అతి శ్రద్ధగా జరపబడ్డ సంయుక్త సర్వే కార్యక్రమ ఆధారంగా, బంగ్లాదేశ్ లోని భారత ఎంక్లెవ్లలో నివశిస్తున్న 38,521 నివాసులలో 989 మంది వారి అసలు జాతీయత ను కోరుకోగా, భారత్ లోని బంగ్లాదేశ్ ఎంక్లేవ్ లలో నివశిస్తున్న మొత్తం 14,862 నివాసులు భారత జాతీయతను కోరుకొన్నారు.

భారత్-బంగ్లాదేశ్ జాయింట్ బౌండరీ వర్కింగ్ గ్రూప్ అధ్వర్యంలో, ఎంక్లేవ్ నివాసుల భౌతిక తరంలింపు విధివిధానాలు తయారు చేయబడ్డాయి. తాత్కాలిక పునరావాస కేంద్రాలలో వారి నివాసానికి మరియు వారికి అవసరమైన డాక్యుమెంట్స్ జారీ చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. కాంపులలో టీన్ ఇళ్ళు, కామన్ డైనింగ్ హాల్ మరియు కిచెన్, కమ్యూనిటీ టాయ్లెట్లు, అంగన్వాడీ సెంటర్, ప్లే గ్రౌండ్ సౌకర్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. బాంక్ అక్కౌంట్ తెరుచుటకు, బయోమెట్రిక్ నమోదు, కరెన్సీ మార్పిడి మరియు ప్రతి కుటుంబానికి రిలీఫ్ కిట్ అందించుట వంటి ఏర్పాట్లు చేసారు. మొదటి బ్యాచ్ లోని 62 వ్యక్తులు చంగ్రబంధ (భారత్)-బురిమరి (బంగ్లాదేశ్) ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ వద్దకు నిన్న చేరారు. కూచ్ బెహర్ జిల్లా పరిపాలన యంత్రాంగం ఏర్పాటు ఓ సంతోష సమారోహ కార్యక్రమములో వారిని గౌరవంగా పలకరించడం జరిగింది. కూచ్ బెహర్ జిల్లా MP, కూచ్ బెహర్ జిల్లా MLA, కూచ్ బెహర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, కూచ్ బెహర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, రాజ్ షాహీ లోని అసిస్టెంట్ హై కమిషనర్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు భారత్ కు తిరిగి వస్తున్న భారతీయులను స్వాగతించేందుకు హాజరయ్యారు. నిర్ణయించిన తేదీ నవంబర్ 30, 2015 లోపు ఇంకా ఎనిమిది బ్యాచ్ లు భారత్ కు రానున్నాయి.

న్యూ ఢిల్లీ

నవంబర్ 20, 2015